AP 4PG 19 09 2025 FRIDAY qxp_Layout 1 20-09-2025 06:35 AM Page 2

గడేకల్లులో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి,



ఉరవకొండ, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

విడపనకల్ మండలం గడేకల్ గ్రామంలో రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం అంగన్వాడి సూపర్వైజర్ విజయకుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ సుశీల ఉమాశంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విడపనకల్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేయడంతో పాటు పోషకాహార భద్రత,ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించి,చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని,బాల్య దశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన అంగన్వాడి స్టాల్ ను సందర్శించారు.అనంతరం ఆరోగ్యకరమైన జీవనశైలికి ప్రతిజ్ఞ చేసి,గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ విజయ,వనిత,భారతి,రంగమ్మ,హేమలత,లక్ష్మి,నిర్మల,మహిళా శిశు సంక్షేమ అధికారి మాధురి,యానిమేటర్ స్రవంతి,అంగన్వాడి హెల్పర్స్,ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ



ఉరవకొండ, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

రాష్ట్రస్థాయి సెపక్ తక్రా పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు ఎస్ కే ఆర్ క్లబ్ వారు ఆర్థిక సాయంతో క్రీడ దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. క్రీడాకారుల దుస్తులే కాకుండా మెమోటోలు, కప్పులు ఫీల్డ్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ఉ పాధ్యక్షుడు ఎం. ఎర్రస్వామి నాయుడు, కార్యదర్శి రవీంద్రనాథ్, లక్ష్మీనారాయణ, క్లబ్ ఈసీ నెంబర్లు పాల్గొన్నారు.



యాడికిలో దస్తావేజు లేఖరుల రెండు రోజుల పెన్ డౌన్



యాడికి, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

రాష్ట్రవ్యాప్తంగా దస్తావేజు లేఖర్ల పిలుపుమేరకు శుక్రవారం యాడికి మండల కేంద్రంలోని దస్తావేజు లేఖరుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రిజిస్ట్రేషన్ కార్యాలయం వద్ద వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పెన్ డౌన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దస్తావేజుల రిజిస్ట్రేషన్లకు సంబంధించి అమలులో గల ప్రైమ్ విధానములో గల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 19, 20వ తేదీలలో రెండు రోజులు పాటు రాష్ట్ర దస్తా వేజు లేఖర్ల సంఘం పిలుపుమేరకు పెన్ డౌన్ నిర్వహిస్తున్నామన్నారు, పార్టీషన్ మరియు హక్కు విడుదల దస్తావేజులు వ్యవసాయ భూములకు ఆటోమ్యూటేషన్ సక్రమముగా జరిగేట్టుగా చూడాలన్నారు, అదేవిధంగా ప్రైవేటు అటెండెన్స్ సులభతరముగా పాత పద్ధతిలో ఉండాలన్నారు. ఎన్ ఆర్ ఐ లకు పాన్ పోర్టుతో కూడా రిజిస్ట్రేషన్లు చేయాలని, డేటా ఎంట్రీ సమయములో ఓటిపిలు రాకుండా రిజిస్ట్రేషన్ సమయములో ఆఫీసు అధికారుల వద్ద వచ్చేటట్లుగాను, డేటా ఎంట్రీలో జరిగిన తప్పులకు సవరణ (అమెండ్) పాత విధానములో ఉండాలన్నారు. ఇండెక్స్ తప్పులను సవరించే అధికారం సబ్ రిజిస్టారుకి ఉండే విధంగా ఇవ్వాలన్నారు. అనంతరం దస్తావేజు లేఖర్ల వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సబ్ రిజిస్టర్ జాఫర్ సాదిక్ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు జూటూరు అబ్దుల్ రజాక్, ఈశ్వరప్ప, నరేష్, నవీన్ కుమార్, రామకేశవులు, దుర్గ, రుక్కు, గంగ, ప్రసాద్, రంగా, నాగార్జున పాల్గొన్నారు

కలెక్టర్ కు 'ఎన్ఆర్ఐ' విద్యా సంస్థల ఘన స్వాగతం



అనంతపురం , సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లాకు నూతనంగా కలెక్టర్ గా నియమితులైన ఓ.ఆనంద్ ను ఎన్.ఆర్.ఐ విద్యాసంస్థల ఛైర్మన్ వెన్నపూస విశ్వనాథ్ రెడ్డి, వైస్-ఛైర్మన్ దివ్య రెడ్డి, ఎం.డి వెన్నపూస చంటిరెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయం నందు కలిసి మీ లాంటి యువ ఐఏఎస్ జిల్లాకు రావడం సంతోషంగా మరియు గర్వకారణమని కలెక్టర్కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మీ లాంటి అధికారులను చూసాక విద్యార్థులు మరెంతో స్ఫూర్తి చెంది, తమ యొక్క జీవితాలలో అత్యున్నతమైన స్థాయిలో కొలువు దీరుతారని ఛైర్మన్ విశ్వనాథ్ రెడ్డి తెలిపారు. కళాశాలలో త్వరలో జరుగబోయే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ కి ఆహ్వానం పలికారు. తప్పకుండా వస్తానని తెలియజేస్తూ, విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అనూష రెడ్డి, అకడమిక్ మరియు అడ్మిన్ ప్రిన్సిపాళ్లు వెంకటేశ్, అంబికా, హర్షవర్ధిని, విద్యారెడ్డి, అపర్ణ రెడ్డి, ప్రశాంత్ నాయక్, తలారి కవిత, వెంకటేష్, రంజిత్, ముఖేష్, రామంజినా రెడ్డి, శ్రీహరి, మల్లికార్జున మరియు విద్యార్థులు పాల్గొన్నారు

శరవేగంగా పాఠశాల భవనాల పనులను చూసి అభినందించిన విద్యాశాఖ



కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి విద్యార్థుల పట్ల ఉన్న శ్రద్ధకు నిదర్శం కళ్యాణదుర్గం మండలం పాలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనాల నిర్మాణాలు.. గత ప్రభుత్వం నాడు..నేడు పేరుతో భవనాలను ఎక్కడికక్కడ నిధులు లేక అర్ధాంతరంగా ఆగిపోయినటువంటి తరగతి భవనాలను తన సొంత నిధులు యాభై లక్షల రూపాయలతో నేడు నిర్మిస్తున్నారు. ఈ భవనాల పనులను నేడు అనంతపురం జిల్లా ఉప విద్యాశాఖ అధికారి బీ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం మండల విద్యాశాఖ అధికారి విజయ కుమారి, ఈ కొత్త తరగతి భవనాల పనులను పర్యవెక్షించారు. ఎస్సార్సీ ట్రస్టు వారు చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి ఇంత నాణ్యత, ఇంత వేగంగా పనులను చేయిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పనులను ఎస్సార్సీ ట్రస్ట్ ప్రతినిధి, అమర రామ మోహన్ దగ్గరుండి ఈ పనులను పర్యవేక్షించడం పట్ల ఆయనను అధికారులు ప్రశంశించారు.. ఈ పనులకు సహకరిస్తున్న పాలవాయి గ్రామ ప్రజలకు, పాఠశాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతనేని వెంకటేష్, పాఠశాల కమిటీ చైర్మన్ హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు..

మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణ ను ఆపండి, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి



పెనుకొండ, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలో నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కళాశాల భవనాన్ని వైఎస్సార్సీపీ యవజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీచరణ్, తదితరులు కలిసి మెడికల్ కాలేజీ నిర్మాణ దశలో ఉన్న ప్రాంతాన్ని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ అని వ్యవస్థలను ప్రైవేటు వాళ్లకు ఒప్ప చెప్పాలని చూస్తున్నారు. ఈరోజు మేమందరం ఇక్కడికి ఎందుకు వచ్చామంటే ఇక్కడ మెడికల్ కాలేజీ కట్టలేదని అంతా ఇక్కడ గడ్డి కంపలు ఉన్నాయని ఒక భాధ్యాయుతమైన మంత్రి ఇక్కడ ప్రజలకు చెప్పడం జరిగింది. రాష్ట్రమంతా హోమ్ మినిస్టర్ తో పాటు వాళ్లంతా ఈ బిల్డింగులు దగ్గరకు వచ్చి అదే మాటలు చెప్తా ఉన్నారు. కూటమి ప్రభుత్వానికి నేను ఒకటే చెప్తా ఉన్నా గత వైసిపి ప్రభుత్వంలో ఈ మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించిందో లేదో ...మీ తెలుగుదేశం వాళ్లంతా ఈ బిల్డింగ్ పైకెక్కి కిందకు దూకితే తెలుస్తుంది. మీ కాల్ విరిగితే ఈ బిల్డింగ్ కట్టినట్లు, మరి ఈ బిల్డింగ్ పైకెక్కి దూకే దమ్ము ధైర్యం మీకుందా అని మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మేము ఛాలెంజ్ చేస్తా ఉన్నా మీరు ఈ బిల్డింగ్ పైకి కిందకి దూకే దమ్ము మీలో ఉందని అడుగుతా ఉన్నా.. ఏం మాటలు మాట్లాడతా ఉన్నారు సబిత కవిత గారు మీరంతా పేద వర్గాల నుంచి వచ్చినవారు. మీరు ఈ కాలేజీలు వద్దని చెప్పడం వల్ల ప్రైవేటీకరణకు ఇవ్వడం వల్ల మీ వర్గానికి న్యాయం జరుగుతాదా ప్రజలకు న్యాయం జరుగుతాదా .. గత వైసిపి ప్రభుత్వం ప్రజా ప్రయోజనాలు ఉద్దేశించి వేల కోట్లు పెట్టి ఈ బిల్డింగ్ లు నిర్మిస్తే ఈ మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వానికి నడపడం చేతకాదును ఎందుకు చెపుతా ఉన్నారు. 5వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి నిర్మాణ దశలో ఉన్న ఖాళీలను నడపడం ఎందుకు మీకు సాధ్యం కాదు మీకు అని అడుగుతా ఉన్న మీ ప్రయోజనాలు కాపాడు కోవడం కోసం ఈ మెడికల్ కాలేజీలు ను ప్రైవేటు వేలకు అప్పు చెపుతారా అని అడుగుతా ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి రాగానే 15 నెలల్లోనే 1,50,000 కోట్లు అప్పు చేసిన చంద్రబాబుకి పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం 5 కోట్ల ఖర్చు పెట్టి నిర్మాణ దశలో ఉన్న మెడికల్ కాలేజీ లను పేద విద్యార్థుల కి వైద్యవిద్యం నేర్పించడానికి మీకు మనసు రావడం లేదా అని అడుగుతా ఉన్న ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నడపడానికి కట్టిన కాలేజీలను పూర్తి చేయడానికి చేతకాదని చెప్పడం సిగ్గుచేటుగా అనిపించలేదా మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ పై ఇంత వ్యతిరేకత వస్తా ఉన్నా కూడా టెండర్లు పిలుస్తా ఉన్నారు. పెనుగొండ పులివెందుల, మదనపల్లి, ప్రకాశం జిల్లా మార్కాపురం, ఈ ప్రాంతాల్లో ఇంత వ్యతిరేకత వస్తా ఉన్నా లెక్కలేకుండా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు ఉత్తర్వులు జారీ చేస్తా ఉన్నారు. అందుకనే ఈ టెండర్ ఉత్తర్వులు ను చంద్రబాబు వెనుక తీసుకోవాలని ప్రభుత్వ హయాంలోని కాలేజీలు కట్టాలని ప్రజలు , విద్యార్థుల ముందుకు రావడం చాలా సంతోషకరమైన విషయం మనమంతా ఐక్యంగా ఏర్పడి ఈ రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో మెడికల్ కాలేజీలు కట్టాలని నిర్ణయం తీసుకునే వరకు ఈ ఉద్యమం కొనసాగాలని మరొకసారి తెలియజేస్తున్నాము

సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన కార్యక్రమం



ఉరవకొండ, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా సర్వే మరియు భూమి రికార్డుల విభాగం జిల్లా అధికారులకు డిప్యూటీ డైరెక్టర్ పి హరికృష్ణ గారి అధ్యక్షతన వారి యూనియన్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షులు ఎహెూ న్నూరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, ఆధ్వర్యంలో 19-09-2025 వ తేదీన సాయంత్రం మూడు గంటలకు సమాచార హక్కు చట్టంపై అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రూప్ల నాయక్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి వేణుగోపాల్ గారి ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది

కార్యక్రమంలో ముందుగా వేణుగోపాల్ గారు వేదిక మీదకు ఆహ్వానితులను ఆహ్వానించగా డిప్యూటీ డైరెక్టర్ పి హరి కృష్ణమూర్తి గారు సమాచార హక్కు చట్టం యొక్క ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది

అనంతరం సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ. హెూన్నూరప్ప గారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య ఉద్దేశం పరిపాలనలో పారదర్శకత అధికారులలో జవాబుదారీతనాన్ని పెంపొందించి అవినీతిని తగ్గించాలని మహత్తర ఆశయంతో భారత పార్లమెంటు 12 10 2005 నుండి చట్టం అమల్లోనికి తీసుకోవడం జరిగింది

సమాచారం ఎవరెవరి నుంచి అడగవచ్చు ఏ సమాచారం అడగవచ్చు ఏ సమాచారం అడగకూడదు సమాచార హక్కు అనగానేమి పి ఐ ఓ. ఎపి ఐ ఓ. ఎ. ఎ మరియు అధికార యంత్రాంగం యొక్క విధులు బాధ్యతలు గురించి సవివరంగా వివరించడమే కాకుండా ఫీజులు ఎంత చెల్లించాలి దరఖాస్తుకు సమాధానము ఎన్ని రోజుల్లో ఇవ్వాలి సమాధానం ఇవ్వకపోతే ఎలా అప్పీలు చేయాలి ఇవ్వని అధికారులకు ఏమి జరిమానా విధిస్తారు సమాచార హక్కు చట్టం బోర్డులు వివరాలను వివరించడం జరిగింది

అనంతరం ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ గారు మాట్లాడిన తర్వాత సమావేశానికి హాజరైన అధికారులు అడిగిన అన్ని ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పగా సంతృప్తి చెందిన అధికారులు చివరలో జిల్లా అధ్యక్షులు ఎ, హెూన్నూరప్ప, జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, సన్మానించడం జరిగింది

ఈ కార్యక్రమంలో ల్యాండ్ సర్వేర్లు జిల్లా ఉపాధ్యక్షులు కోటేగంటి నబి రసూల్, వి హుస్సేన్ పీరా పాల్గొన్నారు

వేణుగోపాల్ గారి వందన సమర్పణతో సమావేశం ముగించడం జరిగినది

లేడీ డాక్టర్ ను ప్రేమించమని వెంటపడి వేధిస్తున్న గిద్దలూరి మోహన్ సాయి అరెస్ట్



అనంతపురం , సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి లో ఎమర్జెన్సీ వార్డు లో హౌస్ సర్జన్ గా పనిచేస్తున్న లేడీ డాక్టర్ వెంట గుర్తు తెలియని వ్యక్తి ప్రేమించమని వెంటపడుతున్నాడు అని ఆసుపత్రి సూపరింటెండ్ సుబ్రమణ్యం ఇచ్చిన పిర్యాదు పై కేసు రిజిస్టర్ చేసి, ఆ వెంట పడుతున్న వ్యక్తిని గుర్తించి ఈరోజు ఉదయం అతన్ని అరెస్ట్ చేయడమైనది, రిమాండు కు తరలిస్తున్నాము ముద్దాయి పేరు గిద్దలూరి మోహన్ సాయి , వయస్సు 27 సం ,,రాలు తండ్రి %+%.శివ లింగయ్య, సిండికేట్ నగర్, అనంతపురం రూరల్ మండలం, ఇతను డిగ్రీ వరకు చదివి, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు.

సదరు మోహన్ సాయి 13.09.2024 వ తేదీన దగ్గు ఉన్నది అని చికిత్స నిమిత్తం వచ్చి సదరు డాక్టర్ తో చికిత్స అనంతరం ప్రేమించమని ఆమె వెంటపడటం ప్రారంభించాడు

జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టీ బి అధికారి గా డా.బి.జయలక్ష్మి చేరిక



రాయదుర్గం, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

రాయదుర్గం కమ్యూనిటీ ఆసుపత్రి లో చర్మ వ్యాధుల వైద్యురాలుగా పనిచేస్తున్న డా బి.జయలక్ష్మి పదోన్నతి పై అనంతపురం జిల్లా కుష్ఠు , ఎయిడ్స్ మరియు టీబీ అధికారిగా నియామకం పొంది జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా ఈ బి దేవి గారిని కలిసి జాయనింగ్ రిపోర్ట్ చేసుకోవడం జరిగింది .

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో కుష్ఠు , ఎయిడ్స్ మరియు టీబీ వ్యాధులు తగ్గడానికి ఉన్నత అధికారుల ఆదేశాలు మేరకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

రైతు సేవ కేంద్రం వద్ద ఎరువులను పంపిణీ చేసిన వ్యవసాయ అధికారులు



ఆత్మకూరు, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం వద్ద గురువారం రోజున వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం అందించే ఎరువులను రైతులకు అందించడం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి ఎగ్గిడి వరలక్ష్మి భర్త వన్నూరప్ప, మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, ఎంపీటీసీ పారిజాతమ్మ,మాజీ వైస్ ఎంపీపీ పిల్లల ప్రతాప్, సొసైటీ గంత లింగన్న, రవీంద్ర, ముట్టాల నరసింహులు ,గంతే రవీంద్ర, శ్రీనివాసులరెడ్డి, కందుల ఓబుళపతి ,అక్కులన్న, మోడిండ్ల ఆదెప్ప, గూలి కొండారెడ్డి, గంటి ప్రసాదు,గ్రామసచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసిన జెన్నే చిరంజీవి



అనంతపురం, సెప్టెంబర్ 19 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్సీపీ పార్టీ అధినేత గౌ.. శ్రీ .వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి గారినీ విజయవాడ లోని తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు" శ్రీ దాసరి సువర్ణ రాజు గారి"సమక్షంలో మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ యమ్.ఎస్.యఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి.

దళితులకు ప్రైవేట్,కార్పొరేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని, అంబేద్కర్ గురుకుల పాఠశాలలో డిగ్రీ ,ఇంజనీరింగ్,మెడికల్ కళాశాలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.అదనంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.అందుకు ఆయన సానుకూలంగా స్పందించి జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యక్షులు ,రాష్ట్ర నాయకులు,అన్ని జిల్లాల అధ్యక్షులు కలసి మాట్లాడటం జరిగింది.